www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 5 ఫిబ్రవరి 2025

5

తూర్పుగోదావరి



పౌల్ట్రీ రైతులకు చేయూతనివ్వాలి



ఉండ్రాజవరం : పౌల్ట్రీ పరిశ్రమ, లేయర్ పౌల్ట్రీ ఫార్మర్స్ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, పౌల్ట్రీ రైతులకు చేయూతనిచ్చి ఆదుకోవాలని సిఎం చంద్రబాబును కోరినట్టు ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు, జడ్‌పిటిసి మాజీ సభ్యుడు, కె.సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ముఖ్యమంత్రికి వినతి పత్రం అందిచామని ఆయన తెలిపారు. ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ పడాల సుబ్బారెడ్డి నేతృత్వంలో ముఖ్యమంత్రిని కలిశామన్నారు. ఈ బృందంలో ఉపాధ్యక్షులు టి.కుటుంబ రావు, కమిటీ సభ్యులు జి.గంగాధరరావు, జి.సుబ్రహ్మణ్యం ఉన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు.

కూటమి నిర్ణయం కార్పొరేట్‌కు వరం

- ప్రాక్టికల్ పరీక్షలకు జంబ్లింగ్ రద్దు
- నేటి నుంచి ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో జంబ్లింగ్ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం మంగళం పలకడంతో కార్పొరేట్ కళాశాలలకు వరంలా మారింది. నేటి నుంచి జిల్లాలో ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఒకేషనల్ విద్యార్థులకు నేటి నుంచి 20వ తేదీ వరకూ పరీక్షలను నిర్వహించనున్నారు. 27 సెంటర్లు ఏర్పాటు చేయగా తొలి దశలో భాగంగా నేడు 12 సెంటర్‌లలో పరీక్షలు జరగనున్నాయి. ఎంపిసి, బైపిసి జనరల్ విద్యార్థులకు 10వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ పరీక్షలు జరగనున్నాయి. 77 సెంటర్లలో ఈ ప్రయోగ పరీక్షలు



నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జనరల్ విభాగంలో ఎంపిసి విద్యార్థులు 13,202 మంది, బైపిసి విద్యార్థులు 3,168 మంది ఉన్నారు. ఒకేషనల్ విభాగంలో మొదటి సంవత్సరం విద్యార్థులు 2,226 మంది కాగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1,875 మంది ఉన్నారు. నేటి నుంచి వీరికి దశలవారీగా ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి.

జంబ్లింగ్ విధానం రద్దు

ఇంటర్మీడియట్‌లో సైన్స్ గ్రూపులకు చాలా డిమాండ్ ఉంది, సైన్స్ గ్రూపుల్లో ర్యాంకుల పేరుతో కార్పొరేట్, ప్రయివేటు కాలేజీలు ప్రతి ఏటా రూ. కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నాయి. థియరీ పరీక్షలు సంగతి ఎలా ఉన్నా, ప్రాక్టికల్స్ పరీక్షల్లో తమకు అనుకూలంగా మార్కులు వేసుకునే అవకాశం గతంలో ఉండేది. ఇటువంటి విధానానికి జంబ్లింగ్ విధానంతో కొంత అడ్డుకట్ట పడింది. తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం జంబ్లింగ్ విధానానికి స్వస్తి పలికింది. దీంతో పాత విధానంతో పరీక్షల నిర్వహణ జరుగుతోంది. దీంతో కార్పొరేట్, ప్రయివేటు కళాశాలలు అడ్డదారుల్లో విద్యార్థులకు అధిక మార్కులు వేయించుకునే అవకాశం ఏర్పడింది.

ప్రభుత్వ కాలేజీల్లో అరకొర వసతులు

జిల్లాలో జూనియర్ కాలేజీలు 123 ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ, ఎయిడెడ్, వెల్ఫేర్, హై స్కూల్ ప్లస్ మొత్తం కలిపి 46 ఉన్నాయి. మిగిలిన 77 కాలేజీలు ప్రయివేటు, కార్పొరేట్ యాజమాన్యాల చేతుల్లో ఉన్నాయి. సాధారణ సబ్జెక్టులతో పోల్చితే ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ జువాలని, లాంటి సబ్జెక్టులు చదవటం కష్టం. భవిష్యత్తులో రాణించాలనే ఉద్దేశంతో విద్యార్థులు కష్టపడి చదువుతున్నారు. అరకొర వసతుల మధ్య చదువులు సాగిస్తున్నార్డ్. ప్రభుత్వ కాలేజీల్లో సిలబస్ కూడా సకాలంలో పూర్తయిన దాఖలాలు లేవు. సబ్జెక్ట్ అధ్యాపకుల కొరత, రెగ్యులర్ అధ్యాపకుల బదిలీలతో ఏర్పడిన ఖాళీల్లో కనీసం ఒప్పంద అధ్యాపకులను సర్దుబాటు చేయకపోవటం వంటి సమస్యలు వేధించాయి. మరోవైపు ప్రయోగశాలల్లో చెప్పేవారు లేకపోవడం, సరైన వసతులు కల్పించకపోవడంతో సైన్స్ విద్యార్థులు బాధలు వర్ణణాతీతం. ప్రభుత్వ కళాశాలల్లో సైన్స్ విద్యార్థులు ప్రయోగాలు చేసుకునేందుకు ప్రయోగశాలల్లోనూ వసతులు పూర్తిగా కరువయ్యాయి. ప్రభుత్వ కాలేజీలలో సౌకర్యాలు కల్పించకపోవడంతో మరో వైపు కార్పొరేట్ కళాశాలలను ప్రోత్సహించేలా ప్రభుత్వం నిర్ణయాలు చేయటంతో ప్రభుత్వ కాలేజీల విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రాక్టికల్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ఇంటర్మీడియెట్ విద్యార్థుల ప్రాక్టికల్స్ పరీక్షలకు సంబంధించిన కసరత్తు పూర్తయింది. ఒకేషనల్ విద్యార్థులకు నేటి నుంచి 20 వరకూ, జనరల్ విద్యార్థులకు 10వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ నిర్వహించనున్నాము. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, సంక్షేమ, ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. తొలి దశలో నేడు 12 సెంటర్‌లలో పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

- ఎంవివిఎస్. నర్శింహులు, ఆర్ఐఒ, తూర్పు గోదావర జిల్లా



రాజమహేంద్రవరం డివజిన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

ఎల్ఐసి ఉద్యోగుల ధర్నా

100 శాతం విదేశీ పెట్టుబడుల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలంటూ ఎల్ఐసి ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని ఎల్ఐసి డివిజినల్ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌జె.మాథ్యూస్ మాట్లాడారు. నూరుశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వల్ల బీమా కంపెనీలు పూర్తిగా విదేశ వ్యాపార సంస్థల ఆధీనంలోకి వెళ్లిపోతాయన్నారు. ఇది దేశంలో పాలసీదారుల ప్రయోజనాలకు ఇబ్బంది కలిగించే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న 74 శాతం మేర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రాకపోయినా 100 శాతం మేర పెంచడం ఏ విధంగా సరైన నిర్ణయం? అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న 25 ప్రయివేటు జీవిత బీమా కంపెనీల్లో 3 కంపెనీల్లో మాత్రమే 49 నుంచి 74 శాతం మేర పెట్టుబడులు వచ్చాయన్నారు. అన్ని కంపెనీల్లో కలిపి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల సరాసరి 35 శాతం లోపే ఉందన్నారు. అటువంటి పరిస్థితులలో 100 శాతం పెంపు అవసరం లేదన్నారు. దేశంలో 1956లో జీవిత బీమా వ్యాపారం జాతీయకరణకు ముందు సుమారు 245 ప్రయివేటు కంపెనీలు పాలసీ దారులకు సరియైన న్యాయం చేయలేదన్నారు. పాలసీదారుల సొమ్ముకు పూర్తి స్థాయిలో భద్రత లోపించడంతోనే బీమా కంపెనీలను జాతీయకరణ చేశారన్నారు. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. గత 68 ఏళ్లుగా ఎల్ఐసి భారత ప్రజల జీవితాలకు గొప్ప భరోసాను కల్పించిందన్నారు. మంచి బోనస్ మరియు సేవల ద్వారా పాలసీ దారుల నమ్మకం చూరగొందన్నారు. ప్రతి ఏడాదీ కేంద్ర ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు డివిడెండ్ల రూపంలో ఇస్తుందన్నారు. దేశ ప్రజల సర్వతోముఖాభివృద్ధికి ఎల్ఐసి వెన్నెముఖగా ఉందన్నారు. ఇలాంటి సంస్థలను బలోపేతం చేయాలన్నారు. బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జాయింట్ సెక్రటరీ పిఎస్ఎన్.రాజు, ఉపాధ్యక్షులు సిహెచ్.సత్యదేవ, జి.శ్రీనివాస్, కోశాధికారి వి.ఈశ్వరరావు, డివిజినల్ నాయకులు ఎకె.విశ్వనాథ్, బొక్కా శ్రీనివాస్, డి.శ్రీనివాస్, పి.సాయిబాబా, ఇమ్రాన్ మహిళా నాయకులు ఆర్.శిరీష, విజయ దుర్గ, శ్రీదేవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్థానిక ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో కలెక్టర్ పి.ప్రశాంతి బుధవారం తనిఖీలు నిర్వహించారు. జనరల్ వార్డ్, పిల్లల వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు దిగువ, మధ్య తరగతి ప్రజలే ఎక్కువగా వస్తారన్నారు. వారికి వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశించారు. జనరల్ వార్డును సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. జనరల్ వార్డ్ మెడిసిన్ విభాగంలో అటెండన్స్ రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం పిల్లల వైద్య సేవల విభాగాన్ని సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన ఇద్దరు గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలోని వైద్యులు సేవలు అందిస్తున్నారన్నారు. ఈ క్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇరువురి అనుమతితోనే సిబ్బంది సెలవు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి పర్యవేక్షణ అధికారిగా సూపరింటెండెంట్ కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని తెలిపారు. ఆమె వెంట సూపరింటెండెంట్ ఎం.లక్ష్మీసూర్యప్రభ, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.భాస్కర్ రెడ్డి, తదితరులున్నారు.



వైద్య సేవలపై ఆరా తీస్తున్న కలెక్టర్ ప్రశాంతి

కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రపంచ కేన్సర్ నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉండ్రాజవరం, వేలివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడారు. కేన్సర్ రకాలు, లక్షణాలు, జాగ్రత్తలు, చికిత్స వంటి వాటిపై అవగాహన కల్పించారు. కేన్సర్‌ను ముందుగానే గుర్తించి సత్వర చికిత్స అందించడంతో పూర్తిగా నయం చేయొచ్చన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎన్‌సిడి, సిడి సర్వేలో భాగంగా కేన్సర్ లక్షణాలు గల వ్యక్తులను గుర్తిస్తే, వారిని వ్యాధి నిర్ధారణ కోసం రాజమహేంద్రవరం జనరల్ హాస్పిటల్‌లో కేన్సర్ స్పెషలిస్ట్ వైద్యులు పరీక్షలు చేస్తారన్నారు. కేన్సర్ నిర్ధారణ అయితే అనంతరం చికిత్స కూడా ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆర్.ఉషాదేవి, వై.సృజన, ఇర్ఫాన్ సిహెచ్ఒ సుబ్రహ్మణ్యం, పిహెచ్ఎన్ కెడివిఎల్.కుమారి, హెల్త్ సూపర్‌వైజర్ జె.శ్రీనివాసరావు, ఎంపిహెచ్ఇఒ ఖాన్, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

గోకవరం : మండలంలోని కొత్తపల్లి పిహెచ్‌సిలో వైద్యాధికారి డాక్టర్ సునీల్ అధ్యక్షతన ఎంపిహెచ్ఇఒ ఎస్.శంకర్ ఆధ్వర్యంలో కేన్సర్‌పై అవగాహనా సదస్సు నిర్వహించి, ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలితో కేన్సర్‌కు దూరంగా ఉండొచ్చన్నారు. వ్యాయామం చేయాలని, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు.

సహకార రంగం బలోపేతానికి చర్యలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సహకార రంగం బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో 19 శాఖల అధికారులతో 5వ తూర్పు గోదావరి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఏలూరు, కాకినాడ, డిసిసిబి సిఇఒలు, జిల్లా పరిషత్ సిఇఒలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘాల 2025 -26 ఏడాది యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కో-ఆపరేటివ్స్‌గా ప్రకటించారన్నారు. ఆ క్రమంలో ఆర్థిక బలోపేతం దిశగా విజన్-2047ను అనుసరించి అనుకూలత కలిగిన కార్యకలాపాలపై ప్రతిపాదన చేయాల్సి ఉందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పరచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రుణాలు మంజూరు చేయడం ద్వారా కౌలు రైతులకు, పాడి పరిశ్రమ అభివృద్ధితో రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు అమలు చేస్తున్న పథకాల పురోగతి, జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన కార్యక్రమం వివరాల నివేదిక అందించాలన్నారు.



సమావేశానికి హాజరైన నాలుగు జిల్లాల అధికారులు

కో-ఆపరేటివ్ కమిషనర్, రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ద్వారా జిల్లాలో వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. జనవరి నెలలో వార్షిక ప్రణాళికపై చర్చ, ఫిబ్రవరిలో డిజిటలైజేషన్ కౌలు రైతులకు రుణాలు, మార్చిలో స్టూడెంట్స్ అవగాహన కార్యక్రమాలు, ఏప్రిల్‌లో హెల్త్ క్యాంపు ఏర్పాటు, మేలో ప్యాక్స్ సొసైటీ శిక్షణ కార్యక్రమం, జూన్‌లో చేనేత సహకార సంఘాలకు, జులైలో మత్స్య సహకార సంఘాలకు కార్యశాల, ఆగస్ట్‌లో జిల్లా కో-ఆపరేటివ్ సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక చేకూర్పు, సెప్టెంబర్‌లో యువతకు అవగాహన కార్యక్రమాలు, అక్టోబర్‌లో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యశాల, నవంబర్ నెలలో సర్వీస్ ప్రొవైడర్ బ్యాంకింగ్, క్రెడిట్ సొసైటీ సెమినార్, డిసెంబరు నెలలో డిసిసిబి ఆధ్వర్యంలో సహకార సంఘాలకు కార్యశాల నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని సొసైటీల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. ఆర్థిక లావాదేవీలు నిర్వహించే వాటికి సంబంధించి నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. సహకారం రంగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్స్, జనఔషధి వంటివాటిపై ప్రతి నెలా పర్యవేక్షణ ఉండాలన్నారు. యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోఆపరేటివ్స్‌కు సంబంధించి లక్ష్య సాధన దిశగా సంబంధిత శాఖల సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో 19 శాఖలకు చెందిన అధికారులు జిల్లా కోపరేటివ్ అధికారి ఎం.జగన్నాథరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవ రావు, పశుసంవర్ధక శాఖ అధికారి కె.శ్రీనివాసరావు, ఏలూరు జడ్‌పి సిఇఒ సుబ్బారావు, కాకినాడ జడ్‌పి డిప్యూటీ సిఇఒ రాంగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

కుక్కలను తీసుకొస్తే వైద్యం చేస్తాం : పశువైద్యుడు ముఖేష్

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి - చాగల్లు

చర్మ వ్యాధికి గురవుతున్న వీధి కుక్కలను ఆయా పంచాయతీల సిబ్బంది పట్టుకుని తమ వద్దకు తీసుకొస్తే వైద్యం చేస్తామని చాగల్లు పశువైద్యుడు డాక్టర్ యు.ముఖేష్ తెలిపారు. చర్మవ్యాధులకు గురవుతున్న కుక్కలు శీర్షికన ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. వైద్యం అనంతరం తిరిగి వాటి స్థానాల్లోనే వదిలేయొచ్చని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహ్మద్ అలీ మాట్లాడుతూ గతంలో వీధి కుక్కులను తమ సిబ్బంది పట్టుకుని వ్యాక్సిన్ వేయించామన్నారు.ఒక యూట్యూబ్ ఛానల్ కుక్కల్ని పట్టుకుని చంపేస్తున్నట్టు తప్పుడు కథనాన్ని ప్రసారం చేయడంతో ఈ ప్రక్రియను నిలిపేశామన్నారు. ఉన్నతాధికారలు ఆదేశిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-కడియం.

ట్రీకటింగ్ నిమిత్తం బుధవారం ఉదయం 7 గంటల నుంచి 1 గంట వరకూ వేమగిరి విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలో కడియం మండల హెడ్ క్వార్టర్ ఫీడర్‌కు విద్యుత్ సరఫరాను నిలిపేస్తామని రాజమహేంద్రవరం రూరల్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్‌వర్మ తెలిపారు. కడియం గ్రామానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

ఎంఎల్‌సి ఎన్నికలకు మరో నామినేషన్

రెండుకు చేరిన నామినేషన్ల సంఖ్య

ప్రజాశక్తి - ఏలూరు


తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి మంగళవారం మరో నామినేషన్ దాఖలైంది. ఏలూరుకు చెందిన ములకల శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. ఏలూరు కలెక్టరేట్లో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి ములకల శ్రీనివాస్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ వేసిన అభ్యర్థితో రిటర్నింగ్ అధికారి ప్రమాణం చేయించారు. సహాయ రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఈ నెల మూడో తేదీన నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఇప్పటి వరకూ దాఖలైన నామినేషన్ల సంఖ్య రెండుకు చేరింది. ఇప్పటి వరకూ నామినేషన్లు వేసిన వారంతా ఇండిపెండెంట్ అభ్యర్థులే. ఎంఎల్‌సి ఎన్నికల బరిలో నువ్వా..నేనా అంటూ తలపడుతున్న పిడిఎఫ్, టిడిపి అభ్యర్థులు ఇంకా నామినేషన్లు వేయలేదు. ఆరు, ఏడు తేదీల్లో ఎక్కువగా నామినేషన్లు దాఖలయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ నెల పదో తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగనుంది. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

సామూహిక ఎలుకల నివారణ చేపట్టాలి

ప్రజాశక్తి - సీతానగరం

ఎలుకల నివారణకు సామూహికంగా యాజమాన్య పద్ధతులు చేపట్టి, స్థిరమైన దిగుబడులు పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు రైతులకు సూచించారు. మంగళవారం రాపాక రైతు సేవా కేంద్రం వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహరావు, ఎడిఎ బికె.మల్లికార్జునరావు, జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ ఎస్.జయరామలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు మాట్లాడారు. ఎలుకల నివారణ మందును వ్యవసాయ శాఖ పంపిణీ చేస్తుందన్నారు. ఎలుకల స్వభావం తెలుసుకొని, సమగ్ర యాజమాన్య పద్ధతులు చేపట్టాలన్నారు. పచ్చిరొట్ట ఎరువులు, కాల్ సెంటర్ల ప్రాధాన్యతను రైతులకు వివరించారు. జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహరావు మాట్లాడుతూ ఎలుకల నివారణకు పొలం గట్లు పరిశుభ్రంగా ఉంచుకుని, గట్లు చెక్కుకోవడం, ఒకేసారి నాట్లు వేసుకోవడం, ఎలుక బుట్టలు అమర్చుకోవడం, పొగ బారించుకోవడం, రెండు శాతం బ్రోమాడయోలోన్ విషపు ఎర పొట్లాలను ఎలుక బోరియల్లో సామూహికంగా చేపట్టాలన్నారు. అనంతరం రైతులకు ఎలుకల నివారణ మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.సూర్యరమేష్, అగ్రి ల్యాబ్ ఎఒ రామతులసి, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.


కార్టూ'నిజం'



ఈ-శ్రమ్‌లో నమోదు కావాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

అసంఘటితరంగ కార్మికులందరూ ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు కావాలని కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ-శ్రమ్ పోర్టల్‌పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ-శ్రమ్ పోర్టల్‌లో 6 లక్షల లక్ష్యానికి ఇప్పటి వరకు 3.20లక్షల మంది రిజిస్ట్రేషన్ అయ్యారన్నారు. జిల్లా అధికారులు ఆయా శాఖల్లో పనిచేస్తున్న వారి జాబితా ప్రకారం ఈ శ్రమ్‌లో రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విపత్కర పరిస్థితుల్లో అసంఘటిత రంగ కార్మికులకు, వలస కార్మికులకు సామాజిక భద్రత, సంక్షేమ పథకాల వర్తింపు లక్ష్యంగా కేంద్రం ఈ పోర్టల్‌ను ప్రారంభించిందన్నారు. 16 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు కల్గిన అసంఘటితరంగ కార్మికులు దీనికి అర్హులన్నారు. ఆధార్ కార్డు నకలు, బ్యాంకు అకౌంట్ నకలు, ఆధార్ లింకు అయిన సెల్ ఫోన్ నెంబరు, నామినీ ఆధార్ కాపీ ఇచ్చి ఉచితంగా రిజిస్టర్ కావొచ్చన్నారు. ఈ-శ్రమ్ పథకం కింద నమోదైన కార్మికులకు యుఎఎన్ గుర్తింపు కార్డు జారీ అవుతుందన్నారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత అంగవైకల్యం పొందినా రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకూ ఆర్థిక సాయం అందుతుదంన్నారు. ఎక్స్-గ్రేషియా కోసం దరఖాస్తు చేసుకునేందుకు మార్చి 31 వరకూ గడువు ఉందన్నారు. ఈ-శ్రమ్ పథకం కింద నమోదైన వలస కార్మికులు రేషన్ కార్డు లేకుంటే పౌర సరఫరాల శాఖ ద్వారా రేషన్ కార్డులు, నిత్యావసర సరుకులు అందిస్తామన్నారు. అనంతరం ఆమె ఈ-శ్రమ్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జెసి ఎస్.చిన్నరాముడు, డిఆర్ఒ టి.సీతారామమూర్తి, సహాయ కార్మిక కమిషనర్ బిఎస్ఎం.వలీ, ఆర్‌టిఒ ఆర్.సురేష్, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ పీడీ ఎన్‌విఎస్.మూర్తి, డిఇఒ కె.వాసుదేవరావు, డిఎల్‌డిఒలు పి.వీణాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

అభ్యంతరం లేని నివాస స్థలాల క్రమబద్ధీకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అభ్యంతరం లేని నివాస స్థలాలను క్రమబద్ధీకరణ చేసేందుకు ప్రభుత్వ నిర్ణయించిందని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. భ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై అనధికార ఆక్రమణల క్రమబద్ధీకరణ పథకం-2025 జిఒ 30ను జనవరి 29న ప్రభఉత్వవ తీసుకొచ్చిందన్నారు. ఈ ఉత్తర్వులు జిఒ విడుదల తేదీ నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. 2019 అక్టోబర్ 15 నాటికి ముందు ఉన్న ఇటువంటి నివాస స్థలాలను క్రమబద్ధీకరణ చేయాలని నిర్ణయం తీసుకున్న దష్ట్యా అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హతకు సంబంధించి కుటుంబం అంటే వాటి వివరణ, ఏపి భూములు అర్హత కిందకు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది, బిపిఎల్ కుటుంబ వార్షిక ఆదాయం రూరల్ రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.44 లక్షలు ఉన్న కుటుంబాలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బేసిక్ వాల్యూ చెల్లింపు, తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ చేపడతామన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు తమ పరిధిలోని గ్రామ వార్డ్ సచివాలయంలో 31.12.2025 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

జియాన్ స్కూల్‌ను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

స్థానిక ఇన్నిసుపేటలోని జియాన్ బ్లైండ్ స్కూల్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సందర్శించి చెవిటి, మూగ విద్యార్థులకు వినికిడి పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం విభిన్న ప్రతిభావంతులకు సమాజంలో వారి అవసరాలను తగిన విధంగా మరింత మెరుగ్గా మౌలిక సదుపాయాలు తీర్చాలనే లక్ష్యంతో హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇందులో భాగంగానే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉమ్మడి జిల్లాలోని కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలోగల విభిన్న ప్రతిభావంతులు ఉండే పాఠశాలలను, సంస్థలను డిఎల్ఎస్ఎ సెక్రటరీ, సంబంధిత ఇతర జ్యుడీషియల్ అధికారులతో సందర్శించి వారికి అవసరమయ్యే సర్జరీ పరికరాలు ఇతర ఎక్విప్‌మెంట్ సంబంధించి నివేదికను హైకోర్టుకు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు వినికిడి యంత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్‌బాబు, జియాన్ బ్లైండ్ స్కూల్ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వినికిడి యంత్రం అందిస్తునన న్యాయమూర్తి సునీత

నేరాలు ఘోరాలు

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణం 7వ వార్డులోని గణేష్ నగర్ రైలు గట్టు పక్కన ఒక మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయం కడియాల పార్వతి అనే మహిళ ఇంటిముందు టులెట్ బోర్డు చూసి ఇల్లు చూపించాలని ఒక వ్యక్తి అడిగాడు. దీనితో ఇంట్లో ఉన్న కడియాల పార్వతి ఇల్లు చూపిస్తుండగా ఆమె మెడలో గొలుసు లాక్కుని పారిపోయాడు. గుర్తుతెలియని వ్యక్తి మాస్క్ ధరించి ఉన్నాడు. తాడు లాగుతూన్న సమయంలో పార్వతి కింద పడిపోగా ఆమెను రామచంద్రంపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రామచంద్రపురం సిఐ వెంకటనారాయణ, ఎస్ఐ నాగేశ్వరరావు విచారణ చేపట్టారు. నాలుగు కాసులు బంగారు గొలుసు లాక్కుని పారిపోయినట్లు పార్వతి పోలీసులకు వివరించింది. దీనిపై కేసు నమోదు చేసి ఎస్ఐ నాగేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.



ఘటనాప్రాంతాన్ని పరిశీలిస్తున్న క్రైం అడిషనల్ ఎస్‌పి

అచ్చన్నపాలెంలో భారీ చోరీ

45 కాసుల బంగారం, రూ.2లక్షల నగదు అపహరణ

ప్రజాశక్తి - నల్లజర్ల

నల్లజర్ల మండలం అచ్చన్నపాలెం గ్రామంలో భారీ చోరీ జరిగింది. వట్టికూటి రామారావు ఇంట్లో సోమవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి సుమారు 45 కాసులు బంగారం, రూ. 2 లక్షల నగదు అపహరించుకుపోయారు. సిఐ నక్క శ్రీనివాస్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించింది. అడిషనల్ ఎస్‌పి(క్రైం) అర్జున్ తెలిపిన వివరాల మేరకు రామారావు కుటుంబ సభ్యులు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని దొంగలు వెనుక ఉన్న గది నుంచి ఇంట్లోకి చొరబడ్డారన్నారు. బంగారు నగలు, నగదుతో ఉడాయించారన్నారు. ఇప్పటికే క్లూస్ టీమ్ ఘటనా ప్రాంతంలో ఆధారాలు సేకరించిందన్నారు. పాత నేరస్తుల వివరాలు, సిసి కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నామనారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని తెలిపారు ఇళ్ల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఆయన వెంట డిఎస్‌పి జి.దేవకుమార్, సిఐలు ఎన్.శ్రీనివాస్, నాయక్, ఎస్ఐ ఎం.సోమరాజు, సిబ్బంది ఉన్నారు.

పేకాడుతున్న ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని దుర్గాడ గ్రామ శివారు పేకాట ఆడుతున్న సమాచారంతో మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాడుతున్న గుల్ల అబ్బాయి, మర్రెడ్డి నూకరాజులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.4,200 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు

ట్రాక్టర్‌ను ప్రారంభించిన జ్యోతుల

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని తంటికొండ గ్రామానికి చెందిన టిడిపి గ్రామ అధ్యక్షుడు నాగం వెంకటపతి ఇటీవల కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్‌ను మంగళవారం కాకినాడ జిల్లా అధ్యక్షులు, జడ్‌పి మాజీ జ్యోతుల నవీన్‌కుమార్ ప్రారంభించారు. తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథసప్తమి వేడుకలకు హాజరైన నవీన్ ఈ నూతన ట్రాక్టర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



దగ్ధం అవుతున్న అడవి

అటవీ ప్రాంతంలో మంటలు

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలో దివాన్ చెరువు ప్రాంతం బ్రిడ్జి కౌంటీ వెనుక అటవీప్రాంతంలో మంటలు చెలరేగాయి. సుమారు ఐదు హెక్టార్ల అడవి దగ్ధమైంది. మంటలతో రహదారిపై వరకూ దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జిల్లా అగ్నిమాపక అధికారి బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం, కోరుకొండ అగ్నిక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

వ్యాకరణ పుస్తకాలతో భాషా పరిజ్ఞానం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులు భాషాపరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి గ్రామర్ పుస్తకాలు ఎంతో దోహదం చేస్తాయని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు పితాని వీర వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జడ్‌పి బాలికోన్నత పాఠశాలలో మంగళ వారం ప్రధానోపాధ్యాయిని పరిమళ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ హెచ్‌ఎం సత్యనారాయణ తల్లిదండ్రులు జ్ఞాపకర్థం 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు తెలుగు, ఇంగ్లిష్ గ్రామర్, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన పుస్తకాలను ప్రధానోపాధ్యాయిని చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలు గా పుస్తకాలను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గ్రామర్ పుస్తకాలను అందిస్తున్న వీరవెంకటసత్యనారాయణ

ఘనంగా ప్రారంభమైన అంతర్వేది కల్యాణోత్సవాలు

ప్రజాశక్తి- సఖినేటిపల్లి

అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరు కళ్యాణోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయని ఆర్‌డిఒ కె.మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుంచి 13వతేదీ వరకు ఉత్సవాల నిర్వహణకు కలెక్టర్ ఆధ్వర్యంలో నాలుగు తపాలు సమావేశాలు నిర్వహించామన్నారు. ఉత్సవాలకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో ఉత్సవాలు నిర్వహణకు సంబంధించి విధులు కేటాయించామని అన్నారు. ఉత్సవాలకు ఈ పది రోజులలో ఐదు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశామన్నారు. 1600 మంది పోలీసులను, శాంతిభద్రతల పరిరక్షణకు, పారిశుధ్య నిర్వహణకు 270 మందిని మొత్తం 1800 మందిని మూడు షిఫ్టులలో విధులు నిర్వహణకు కేటాయించామని అన్నారు. రెవెన్యూ పంచాయతీ ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖలలో ఉద్యోగులకు విధులు బాధ్యతలు అప్పగించామన్నారు. సుమారుగా 120 మొబైల్ మరుగుదొడ్లు యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాటు చేశామన్నారు. 50 సత్రాలలో భక్తులకు ఉచిత అన్నదాన ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ బృందం కూడా నియమించా మన్నారు. కళ్యాణోత్సవానికి 1500 టిక్కెట్లు కేటాయించామన్నారు. యాత్రికుల కొరకు వైద్య ఆరోగ్యశాఖ 5 ఉచిత వైద్య శిబిరాలను అత్యవసర వైద్య సేవల కొరకు 108 సంచార వైద్య సేవల కొరకు 104 వాహనాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. రోజువారి కార్యక్రమాలను పాత్రికేయులకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ వి. సత్యనారాయణ, ఛైర్మన్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ శ్రీరాజా కలిదిండి కుమార రామగోపాల రాజా బహుదూర్, ఉత్సవ కమిటీ ఛైర్మన్ డి.బాలాజీ, సఖినేటిపల్లి తహశీల్దార్ ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ మాధవి

రాఘవులు గెలుపు కోసం విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి డివి. రాఘవులుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండలానికి చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ప్రజాసంఘాలు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించాయి. నగర పంచాయతీ పరిధిలో పలు ప్రభుత్వ, ప్రయి వేటు పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలలో మంగళవారం సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు సంయుక్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాయి. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా ఉపాధ్యాయ సంఘంలో వివిధ హోదాలలో పని చేసి ఉద్యోగ సమస్యలతో పాటు పలు కార్మిక, ప్రజా సమస్యలపై ప్రభుత్వాలపై నిరంతరం పోరాడే రాఘవులుకు ఈ నెల 27న జరిగే గ్రాడ్యు యేట్ ఎంఎల్ సి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిం చారు. ఈ ప్రచారంలో యుటిఎఫ్ సీనియర్ నాయకుడు రెడ్డి వీరస్వామి, నేరేడుమిల్లి అబ్బులు, వజ్రపు బాబాయ్, కాశీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ప్రజాసంఘాలు

రైతులకు ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

రైతు సేవా కేంద్రాల్లో రైతులు తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి .వి బోసు బాబు అన్నారు. కపిలేశ్వరపురం మండలం లోని వడ్లమూరు రైతు సేవా కేంద్రం వద్ద మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, వ్యవసాయ సహాయ సంచాలకులు కె.నాగేశ్వరరావు,మండల వ్యవసాయ అధికారి కెవిఎన్.రమేష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు మాట్లాడుతూ వరి చేలలో వచ్చే తెగుళ్ల, పురుగులు,వాటి లక్షణాలు, నియంత్రణ, కేంద్రం ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న ఎన్ పి ఎస్ ఎస్ యాప్, తదితర అంశాలపై రైతులకు వివరించారు . అలాగే ఈ నెల 6న సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలం లోని 17 రైతు సేవా కేంద్రాల ద్వారా ఎలుకల నివారణకు బ్రోమోడయోలిన్ మందును రైతులకు. ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు కె. నాగేశ్వరరావు మాట్లాడుతూ రబి పంటలో ఎరువులు యాజమాన్యం, సరైన సమయంలో వాడవలసిన ఎరువులు , క్రాప్ ఇన్సూరెన్సు ,సాయిల్ హెల్త్ కార్డ్స్, ఇకెవైసి తదితర వాటిపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో.ఎఒ కెవిఎన్.రమేష్‌కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు బి. ప్రియాంక, చంద్రు వీర వెంకట్రావు చౌదరి, పుచ్చకాయల రామారావు, పుట్ట వెంకన్నబాబు, గ్రామ పెద్దలు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు. **కె.గంగవరం:** భూసార పరీక్షలు ఆధారంగా రైతులు ఎరువులు వెయ్యాలని రామచంద్రపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ ఎస్ వి రంగారావు తెలియజేశారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా మంగళవారం కుడుపూరు గ్రామ%శీ% లో కార్యక్రమం నిర్వహించారు. రైతులకు దాళ్వా వ్యవసాయం లో మెళుకువలు, తొలకరి లో సేకరించిన మట్టి నమూనా పరీక్షల ఫలితాలను తెలియ చేశారు. ఈ నెల 6 వ తేదీ గురువారం అన్ని రైతు సేవా కేంద్రాలలో సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్రమం లో భాగంగా బ్రోమోడైలిన్ అనే మందు నూకలు నూనె తో కలిపిన ఏర మందు పంపిణీ చేస్తామని ఈ కార్యక్రమాన్ని రైతులు అందరూ ఉపయోగించుకోవాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో కుడుపూరు గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు మండల వ్యవసాయ అధికారి బి రవి గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.



వడ్లమూరులో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు

వన్నెచింతలపూడి విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

వన్నె చింతలపూడి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.రోహిణి, ఎస్.శశివదనలను మంగళవారం పాఠశాలలో హెచ్‌ఎం జి.నాగ సత్యనారాయణ ఆధ్వర్యం లో స్థానిక ఎంపిటిసి సభ్యులు పరమట నాగమణి, విష్ణు ప్రసాద్ అభినందించారు. ఇటీవల విద్యార్థులు తయారుచేసిన మల్టీపర్పస్ సైక్లింగ్ మిల్లర్ ప్రాజెక్టు జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ విద్యార్థులను భవిష్యత్తులో ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సాంకేతిక విద్యను పెంపొందించుకుంటూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఇటువంటి ప్రాజెక్టులు ఎన్నో తయారుచేసి ఉన్నత స్థాయికి వెళ్లాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా గైడ్ చేసిన ప్రధానోపాధ్యాయులు నాగ సత్యనారాయణ, ప్రాజెక్ట్ టీచర్ ప్రకాష్‌ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గైడ్ ఉపాధ్యాయులను సన్మానించి విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ఎస్.ముత్యాల బాబు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పీడీ కె.గణేశ్వరరావు, సిఆర్‌పి ఎన్.కుమారి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



అభినందిస్తున్న ఎంపిటిసి సభ్యురాలు

ముద్రగడ ఇంటిపై దాడి దుర్మార్గపు చర్య

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉద్యమ నేత వైసిపి సీనియర్ నాయకుడు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఇంటిపై జనసేన కార్యకర్త దాడికి పాల్పడడం దుర్మార్గపు చర్య అని వైసిపి నాయకులు ధ్వజమెత్తారు. ఉప్పలగుప్తంలోని మాజీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్ ఇంటి వద్ద మంగళవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వైసిపి నాయకులు మాట్లాడుతూ ముద్రగడ ఇంటి ఆవరణలో ఉన్న ముద్రగడ కారును ఢీ కొట్టి భయభ్రాంతులకు గురిచేసిన ఈ సంఘటన పై కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ నేతగా ఎంతో పేరున్న పద్మనాభం స్వగృహంలో బీభత్సం సష్టించడమే కాకుండా తాను జనసేన పార్టీకి చెందిన వ్యక్తినని బాహటంగా చెప్పడం కూటమి ప్రభుత్వం ఆలోచన విధానం ఏమిటనేది స్పష్టమైందన్నారు. .ఇటువంటి దాడులకు అరాచక సంస్కృతికి స్వస్తి పలక పోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, సర్పంచ్ లు యర్రంశెట్టి రామచంద్రరావు జొన్నాడ శ్రీదుర్గ, ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజకుమారి, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు జిన్నూరి వెంకటేశ్వరరావు, ఐటి విభాగం అధ్యక్షులు తోరం గౌతమ్ రాజా, రాష్ట్ర నాయకులు వంటెద్దు వెంకన్న నాయుడు, వైసిపి మండల కార్యదర్శి పినిపే జయరాజు, యువజన విభాగం మండల అధ్యక్షుడు ఓగూరి విజయకుమార్, నాయకులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి - రావులపాలెం

ప్రతీ విద్యార్థి క్రమశిక్షణ కలిగి విద్యనభ్యశించినట్లయితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తణుకు చెందిన రిటైర్డ్ ప్రిన్సిపల్, కెరీర్ గైడెన్స్ కమిటీ ఛైర్మన్ పోడూరి రాధా పుష్పావతి అన్నారు. మండల పరిధి పొడగట్లపల్లి ఓరియంటల్ ఉన్నతపాఠశాలలో మంగళవారం కెరీర్ గైడెన్స్ కమిటీ సభ్యులు కటారి శారదా దేవి, తణుకు మానవత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు కటారి కాశీవిశ్వ నాథరాజు సౌజన్యంతో ఎస్‌ఎంసి ఛైర్మన్ జాలాది సహదేవుడు ఆధ్వర్యంలో హెచ్‌ఎం వంశీ క్రష్ణ అధ్యక్షతన 10 వ తరగతి మోటివేషన్ తరగతులకు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కెరీర్ గైడెన్స్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ కోడూరి రాధా పుష్పావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చేలా విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు,గురువులకు పేరుప్రఖ్యాతులు తీసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కటారి శారదా దేవి విశ్వనాథరాజు సమకూర్చిన ఫైల్స్, మెమెంటో, ప్రశంసాపత్రాలు 9,10 తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిధులు చేతులు మీదుగా అందచేసారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు అల్లూరి పెద కృష్ణంరాజు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గణపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలుపు నివారణకు చర్యలు

ప్రజాశక్తి - మామిడికుదురు

సాగునీటి వనరుల ద్వారా వ్యాపించే నీటి తామర, సాల్వినియా, అంతర తామర వంటి కలుపు మొక్కల నివారణ, ప్రారంభ దశలో అగ్గి తెగులు, కాండము తొలిచే పురుగులను ముందుగా గుర్తించి చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.నంద కిషోర్, వ్యవసాయ అధికారి మనోహర్‌లు రైతులకు పలు సూచనలు చేశారు నగరంలో క్షేత్రస్థాయిలో మంగళవారం పంట పొలాలు పరిశీలించారు. కలుపు నివారణకు, కాండము తొలిచే పురుగు నివారణ, అగ్గి తెగులు నివారణ పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ క్షేత్ర సందర్శనలో పి.గన్నవరం వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్‌జె వి.రామ్మోహన్ రావు, మండల వ్యవసాయాధికారిణి బి.మృదుల, గ్రామ విఎఎ, ,రైతులు తాటికాయల ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, రమణయ్యపేట, ఆర్.ఆర్.నగర్, డోరు నెం. 70-17-26/2బి కాపురస్తులు **మహీధర (లేటు) నరసింహమూర్తి గారి కుమారుడు మహీధర వెంకట రామశాస్త్రి గారు** యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా ఆస్తికి సంబంధించిన **ది. 22-5-1984 తేదీన** కాకినాడ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో 1వ పుస్తకం **దస్తావేజు నెం. 3925/1984** రుగా రిజిస్ట్రీ కాబడిన దస్తావేజును ది. 26-1-2025వ తేదీన అనపర్తి మెయిన్‌రోడ్డులో గల శ్రీనివాసా జిరాక్స్ నందు నా యొక్క ఒరిజినల్ దస్తావేజును ఫొటోస్టాట్ తీయించుటకు వెళుచుండగా సదరు ఒరిజినల్ దస్తావేజు మార్గ మధ్యలో పడిపోయినది. కావున ఎవరికైన ఈ దస్తావేజు దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

మహీధర వెంకట రామశాస్త్రి
S/o. (లేటు) నరసింహమూర్తి
డోర్ నెం. 70-17-26/2బి
ఆర్.ఆర్.నగర్, రమణయ్యపేట
కాకినాడ సిటీ, కాకినాడ అర్బన్ మండలం
కాకినాడ జిల్లా, సెల్:8498999217

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 403/2023, O.S. No. 230/2015

Between:
జంపన కేశవరాజు ...పిటీషనరు
మరియు
దాసరి సుబ్బారావు మరియు అనదర్ ...రెస్పాండెంట్లు

To,
R2. సురవరపు వెంకటరామన్, తండ్రి/ వెంకటరమణ. 45 సం॥లు, వ్యవసాయం, డోరు.నెం. 3-19-14, కన్నయ్యకాపు నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.

ప్రకటన :-

పై నెంబరు పిటీషనులో మీ హాజరు నిమిత్తం చివరిసారిగా పై కోర్టులో **ది. 21-02-2025 సం॥** తేదీ నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో **ఉదయం 10-30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, మీ తరుపున ప్లీడరు గారు గానీ హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియజేయవలెను. లేని యెడల సదరు తీర్పు మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

రాచకొండ వెంకట సుబ్రహ్మణ్యం
పిటీషనరు తరపున న్యాయవాది
కాకినాడ. సెల్: 9848229704

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 402/2023, O.S. No. 230/2015

Between:
జంపన కేశవరాజు ...పిటీషనరు
మరియు
దాసరి సుబ్బారావు మరియు అనదర్ ...రెస్పాండెంట్లు

To,
R2. సురవరపు వెంకటరామన్, తండ్రి/ వెంకటరమణ. 45 సం॥లు, వ్యవసాయం, డోరు.నెం. 3-19-14, కన్నయ్యకాపు నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.

ప్రకటన :-

పై నెంబరు పిటీషనులో మీ హాజరు నిమిత్తం చివరిసారిగా పై కోర్టులో **ది. 21-02-2025 సం॥** తేదీ నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో **ఉదయం 10-30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, మీ తరుపున ప్లీడరు గారు గానీ హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియజేయవలెను. లేని యెడల సదరు తీర్పు మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

రాచకొండ వెంకట సుబ్రహ్మణ్యం
పిటీషనరు తరపున న్యాయవాది
కాకినాడ. సెల్: 9848229704

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 90/2024 in O.S. No.541/2018

Between:
కడియం విజయకుమారి -డిక్రీ హోల్డర్
AND
తామాడ విజయకుమార్ మరియు ఇతరులు -జడ్జిమెంట్ డెబిటర్స్

To:
తామాడ విజయకుమార్, S/o. సూర్యారావు, రిటైర్డ్ ఎంప్లాయ్, డోర్ నెంబర్: 29-6-42, కొయ్య వారి వీధి, సంత మార్కెట్, కాకినాడ.

పై నెంబర్ అమలు గ్రంధములో డిక్రీ హోల్డర్ తనకు రావలసిన డిక్రీ బాకీని రాబట్టుకొనుటకు పై నెంబర్ అమలు గ్రంధమును దాఖలు చేసియున్నారు. సదరు అమలు గ్రంధంలో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 25-02-2025న వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదాకు ఉదయం 10.30 నిమిషములకు** హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియచేసుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియచేయడమైనది.

//By Court Order//

నరహరిశెట్టి రవికృష్ణ
దూళ్ల మల్లేశ్వరరావు
అడ్వకేట్స్, డోర్ నెంబర్:35-4-1
దేవాలయం వీధి, కాకినాడ
సెల్: 90101 77599

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P. No. 117/2021

Between:
రెడ్డి శ్రీను -పిటీషనర్
AND
వీపురి మల్లికార్జున వర్మ మరియు ఇతరులు -రెస్పాండెంట్స్

To:
R-1: వీపురి మల్లికార్జున వర్మ, S/o. సత్యనారాయణ రాజు, డోర్ నెంబర్: 2-14/13, గీతాంజలి రెసిడెన్సీ, వెంకట్ నగర్, కాకినాడ.

పై నెంబర్ కేసులో పిటీషనరుకి యాక్సిడెంటులో తగిలిన దెబ్బలకు నష్టపరిహారం కోరుతూ పై నెంబర్ కేసులో రెస్పాండెంట్లు అయిన మీపై దాఖలు చేసియున్నారు. సదరు కేసులో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున సదరు కేసులో మీరు **ది. 24-02-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకో వలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

//By Court Order//

నరహరిశెట్టి రవికృష్ణ
దూళ్ల మల్లేశ్వరరావు
అడ్వకేట్స్, డోర్ నెంబర్: 35-4-1
దేవాలయం వీధి, కాకినాడ
సెల్: 90101 77599

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామం, శ్రీనివాస నగర్, డోర్ నెం. 2-100రు కాపురస్తులు **పొట్టి జాన్‌మోజెస్ గారి కుమార్తె పొట్టి సుధీన రాజకుమారి గారు** యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క ఆస్తికి సంబంధించి ది. 22-12-2005 సం॥ తేదీన కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ పాత బసాండ్ వెంకటేశ్వర నగర్ కాపురస్తులు పప్పల (లేటు) నాగేశ్వరరావు గారి భార్య రాజేశ్వరి గారి వద్ద నుండి కొనుగోలు చేసిన దస్తావేజు నెం. 15176/2005 (SRO, కాకినాడ) రు గల దస్తావేజునకు సంబంధించిన లింకు దస్తావేజులు **(1) ది. 19-7-1999 తేదీ గల దస్తావేజు నెం. 4586/1999** (SRO, కాకినాడ) మరియు **(2) ది. 29-11-1984 తేదీ గల దస్తావేజు నెం. 11442/1984** (SRO, కాకినాడ) గల దస్తావేజులను బ్యాగ్‌లో ఉంచుకొని ది. 19-1-2025వ తేదీన డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామ మార్కెట్ దగ్గరలో గల మా బంధువులు ఇంటికి వెళ్లి అక్కడ దగ్గరలో గల జిరాక్స్ షాపునకు వెళ్ళి జిరాక్స్ తీయించుకొని వచ్చుచుండగా సదరు లింకు దస్తావేజులు పోయినవి. కావున ఈ దస్తావేజులు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పొట్టి సుధీన రాజకుమారి
D/o. జాన్ మోజెస్, డోర్ నెం. 2-100,
శ్రీనివాస నగర్, ఇంద్రపాలెం,
కాకినాడ రూరల్ మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9490711158

మహారాజశ్రీ 7వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 80/2024

Between:
1. Danam Sadhana
2. Danam Karthikeya Chandra sekhar
3. Danam Jishnav Chowdari
(Plaintiffs 2 and 3 are being minors Represented by their mother / narural Guardian)
...Plaintiff
AND
1. District Registrar of Births and Deaths, Alluri Seetha Rama Raju District.
2. The Thasildar, Alluri Seetha Rama Raju District.
3. The Collector, Alluri Seetha Rama Raju District.
4. Dy.Director (A/cs), CRPF, New Delhi, Plot No. 14, PSP-2, Sector-23, Rohini New Delhi.
...Defendants

పై నెంబరు దావాలో భార్య భర్తలు అయిన శ్రీ దానం శివరామకృష్ణ, దానం సాధన లకు 1) దానం కార్తికేయ చంద్రశేఖర్, 2) దానం జిష్ణవ్ చౌదరి అను ఇద్దరు పిల్లలు ఉండి ఉన్నారు. దానం శివరామకృష్ణ CRPF ఉద్యోగిగా పని చేస్తున్నారు. తన సెలవులు అనంతరం తూ॥గో॥జిల్లా నెల్లిపూడి గ్రామం గంగవరం మండలం, ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా తన స్వగ్రామంనకు వచ్చి తిరిగి తన ఉద్యోగం నిమిత్తం బయలుదేరి వెళుతూ దిమాపూర్ రైల్వేస్టేషన్‌లో దిగి 20-5-2017వ తేదీన ఇంఫాల్ వెళ్ళుటకు ఒక ప్రైవేట్ వాహనము ఎక్కి ఉన్నాడు. దర్మిలా అప్పటినుండి కనబడుటలేదు మరియు అతని సెల్‌ఫోన్ కూడా పనిచేయడం లేదు. ఈ విషయం దానం సాధన ఇంఫాల్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు రిజిస్టర్ (FIR) చేసుకొని యున్నారు. అప్పటినుండి ఎంత వెతికిన కనిపించలేదు. అతని ఆచూకీ తెలియలేదు. కనుక శ్రీ దానం శివరామకృష్ణ మిస్సింగ్‌ను డెత్‌గా డిక్లేరు చేయమని పై కోర్టు వారి ఎదుట దావా దాఖలు చేసుకొనియున్నారు. కావున సదరు **దావా 25-2-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు వాయిదా కలదు.** కావున ఎవరికైన అభ్యంతరములు ఉన్న ఎడల మీరు గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని కోర్టు వారి ముందు హాజరై మీ అభ్యంతరములను తెలియపర్చవలసిందిగా మీకు తెలియజేయడమైనది. లేని ఎడల సదరు దావా పై కోర్టు వారు చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు.

బి.వి.సుభద్ర, అడ్వకేట్
రాజమండ్రి ఆర్యాపురం, రాజమండ్రి
04-2-25 సెల్: 9849638630

CHANGE OF NAME

I, GOSALA BUELA VIJAYA KUMAR, C/o. Gosala Vyaghra Vijaya Kumar, D.No. 10-2-3/8, Near Haritha Hospital, Nidadavole, E.G. Distrct, A.P., Pin: 534301, have changed my Daughter name is changed name from **GOSALA HENA** (Old Name) to **GOSALA HANNAH MERLIN** (New Name). Hence forth being called **GOSALA HANNAH MERLIN,** D/o. Gosala BuelaVijaya Kumar, for all purpose.

CHANGE OF NAME

I, GOSALA BUELA VIJAYA KUMAR, C/o. Gosala Vyaghra Vijaya Kumar, D.No. 10-2-3/8, Near Haritha Hospital, Nidadavole, E.G. Distrct, A.P., Pin: 534301, have changed my Daughter name is changed name from **GOSALA SALINA** (Old Name) to **GOSALA RIA SALINA** (New Name). Hence forth being called **GOSALA RIA SALINA,** D/o. Gosala Buela Vijaya Kumar, for all purpose.

పాస్‌పోర్ట్ పడిపోయినది

గుద్దటి వెంకటేశ్వరరావు, తండ్రి: గోపాలరావు, ముమ్మిడివరం నగర పంచాయతీ, టెలిఫోన్ ఎక్ఛ్సేంజీ రోడ్ వాసిని. ది 03-02-2025న నేను నా **పాస్ పోర్ట్ నెం. ఇ 9038403** గల పాస్‌పోర్ట్ ను జిరాక్స్ తీయు నిమిత్తం, ఇంటి నుండి బైక్‌పై హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఒరిజినల్ పాస్‌పోర్ట్ పడిపోయినది. వెంటనే ఈ పోస్‌పోర్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: గుద్దటి వెంకటేశ్వరరావు
తండ్రి: గోపాలరావు,
డోర్ నెం. 6-104/1, టెలిఫోన్ ఎక్ఛ్సేంజీ రోడ్,
నగర పంచాయతీ, ముమ్మిడివరం మండలం,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం.76608 16388

In the Court of the Hon'ble Prl. Junior Civil Judge, Alamuru
O.S. 210/2022

Between:
Tatapudi Devadanam *...Plaintiff*
AND
1) Tapeswarapu Satyavathi
2) Tapeswarapu Ramesh
3) Eluri Devi Suda @ Tapeswarapu Devi Sudha
4) Tapeswarapu Seshamma
...Defendants

3వ ప్రతివాది:
Eluri Devi Sudha @ Tapeswarapu Devi Sudha, W/o. Satish, D/o. late Venkateswara Rao, Occ: House wife, age 30 years, Golla Mamidada, Pedapudi Mandal, Kakinada District, Kakinada DMC.

పై నెంబర్ గ్రంధములో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై దావా దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యాయములు దావా సమన్లు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు అమలు జరుపుటకు దివి. 07-02-2025వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుట **దివి. 07-02-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేని యెడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చేయగలరు.

K.GOVINDA RAJULU
Advocate, Kunduru
రామచంద్రాపురం K.Gangavaram Mandal
ది.03-02-2025 Cell: 9866470830

మహారాజశ్రీ కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 8/2024

Between:
గూడపాటి మధుబాబు, S/o. సుబ్బారావు, వయస్సు 44 సం॥లు, హిందూ, డో.నెం. 1-34, శివాలయం వీధి, రావులపాడు, రావులపాలెం మండలం
...పిటీషనర్
AND
1. కొండా యమున, D/o. నాగభూషణం, వయస్సు 36 సం॥లు, హిందూ, బిజినెస్, రోహిత్ రెసిడెన్సీ, F-64, 5th A, ఎ.ఎస్.రాజు నగర్, హెచ్.బి.కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072.
2. బొడ్డు భార్గవి గోపిక శ్రీ రత్నం, W/o. సత్య రామలింగేశ్వరరావు, వయస్సు 39 సం॥లు, హిందూ, గృహిణి, డో.నెం.8-374/3, సిఆర్‌సి రోడ్, రావులపాలెం, రావులపాలెం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
3. కందుల పద్మావతి, W/o. విజయ భాస్కరరావు, వయస్సు 46 సం॥లు, హిందూ, గృహిణి, డో.నెం. 8-932/1, సాయిపవన్ రెసిడెన్సీ వీధి, రావులపాలెం, రావులపాలెం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
4. పడాల సాయి సంజీవిరెడ్డి, S/o. సాయి రామారెడ్డి, వయస్సు 25 సం॥లు, హిందూ, బిజినెస్, డో.నెం. 4-82, ఊబలంక, రావులపాలెం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు I.P. లో 1 టు 4 రెస్పాండెంట్‌లపై పిటిషనర్ I.P. పిటీషన్ దాఖలు చేసియున్నారు. పై నెంబరులో రెస్పాండెంట్స్‌లకు ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నచో తెలియజేయమని పై శ్రీ కోర్టు వారు **ది.24-2-2025వ తేదీనకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై రెస్పాండెంట్స్‌లపై పరోక్షముగా తీర్మానించబడును.

Maddimsetty V.V.Satya Prasad
Pithani Srinivasa Rao
Gummadi Kumara Prasad
Advocates, Kothapeta
కొత్తపేట Cell: 7645069999
ది. 04-2-25 9491242222